ఓ ఇంటి ఇలాలు గేస్ స్టౌవ్. కుక్కర్ ఒక్కసారే కొన్నది. కొన్న వేళా విశేషమో ఏమో కాని వారిని విజయవాడ బదిలీ చేశారు.

ఫామిలీ మొత్తం విజయవాడలో 80 రూపాయల ఇంటిలో చేరారు.

మమ్మల్ని ఎవరు గుర్తిస్తారా? అని ప్రతి పనీ చేస్తూ, ఇరుగు పొరుగు వాళ్ళ వారి వైపు చూసీ చూడని చూపులను విసురుతూ నాలుగు రోజులు గడిపింది. అందరూ చూసి




నవ్వి ఊరుకోవటం తప్పితే.

'వంటయిందాండి' ఇవే పలకరింపులు. వీళ్ళ నోరు నొప్పి; వంటయిందాండి అంటే. దరిద్రపు మొఖాలు 'ఎంత సేపండి గేసుండగా' అనొచ్చు "ఆ"…. వీళ్ళది గేస్ పొయ్యిలా ఉందే అనుకుంటారు.

మధ్యాహ్నం పూట నలుగురితో పాటు తనూ చేరింది. వంట విషయాలు ఏమన్నా వస్తాయేమో అనుకుంది. అపుడు చెప్పొచ్చు తనకి గేస్, కుక్కర్ ఉందని. వీళ్ళ కెపుడూ సినిమాలు. చీరల సంగతేనా! విసుగు పుట్టింది రాజరత్నానికి. వీళ్ళ నోళ్ల పడా అని మనస్సులోనే విసుక్కుని నిద్ర వస్తుందంటూ లేచి వెళ్ళిపోయింది రాజరత్నం.

"తను పుట్టింది కటిక పల్లెటూరు. తండ్రి

పేద రైతు. తను చదివింది మూడో క్లాసు. అదృష్టం బాగుండి అయినవాళ్ళలో వాడైన గోవిందరావు చేసుకున్నాడు. గుమాస్తా ఉద్యోగం చేస్తూ ఊళ్ళంట భార్యా పిల్లలతో తిరుగుతున్నాడు.

తెచ్చి పెట్టుకున్న క్లాసుతో ఉన్న అందాన్ని చెడగొట్టుకుంటారు కొందరు."

"వాళ్ళల్లో రాజరత్నం ఒకతె."

ఓరోజు కావాలని అడిగింది మీ బొగ్గుల వాడు రాలేదా? అని.

లేదండీ."

"ఏ మోహం' ఏవన్నా లేదు మీరూ బొగ్గులు పొయ్యేనా? మాది 'అదేనండి అంటుందేమో. ప్పుడు చెప్పొచ్చు. మాది కాల్ గేసండీ. బొగ్గులు, బాయిలర్ కొందామనుకుంటున్నాము ఈ నెల. "దీని నోరు నొక్క" తూచినట్లు సమాధానమిచ్చి మరీ ఊరుకుంది.

"ఇలా కాదు. మీ పని ఉండండి. మీరందరూ నా వంటింట్లోకి పరుగెత్తుకుంటూ వచ్చి గేస్ పొయ్యి, కుక్కర్ చూసి ఆశ్చర్యపోయేలా చేస్తాను."

మధ్యాహ్నం మూడయింది. ఎవరి పోర్షనులలో వాళ్ళు పనిలో ఉన్నారు. పిల్లలు స్కూలు నుంచి ఇంకా రాలేదు. ఆ నాలుగు పోర్షనులూ నిశ్శబ్దంగా ఉన్నాయి.

అమ్మాయిలూ ఖాళీగా కూర్చుని ఏ పుస్తకమో చదువుతూ ఉంటుంటారు. మీరందరూ నా ఇంటికే వచ్చి మి కుకుక్కర్. గేస్ ఉన్నాయా, అని బుగన వేసుకుని ఆశ్చర్యపోయేలా చేస్తానుండండి అనుకుని కొంచెం బియ్యం కడిగి ఆదరాబాదరాగా కుక్కర్‌లో పెట్టి మూత బిగించి గేస్ వెలిగించి వచ్చి కిటికీ దగ్గరకు కుర్చీ లాక్కుని....

ఉ. కుక్కర్ ఎపుడు మోత వస్తుందా, వీళ్ళందరూ ఝడుసుకున్నట్లు ఉలిక్కిపడి గాబరాగా నా దగ్గరకు అందరూ ఎప్పుడు పరుగెత్తుకుని వస్తారా" అని సరిగా గంట స్వర కలలు కన్నది.

"ఎంత సేపటికీ కుక్కర్ మోత రాదే;"

రోజూ చిన్నగా బస్‌మనగానే దింపేసేది. ఈ రోజు పెద్దగా బయ్‌మనిపించి వాళ్ళ మాట లేవే మీకేనయిం ఎంచక్కా కుక్కరు. గేస్ అనుకుని మనస్సులోనే కుళ్ళుకునేలా చేయాలి

ఇంతలో వంటింటిలో నుంచి ఒకటే వాసన. మాడు వాసన. భరించలేక పోతోంది. ఖంగారుగా వెళ్ళి చూస్తే ఏముంది. కుక్కర్ మాడిపోతోంది.

ఆ తొందరలో కుక్కర్‌లో నీళ్ళు



విశాఖపట్టణం బీచ్

పొయ్యకుండానే పొయ్యిమీదపెట్టేసి రెండు వందలు ఖరీదుచేసే కుక్కర్ ఎందుకూ పనికి రాకుండా మట్టిపాత్రలా తయారు చేసింది రాజరత్నం.

ఆ వాసనకి ప్రక్క వాటాల్లో వాళ్ళు ఏమిటండీ, రాజరత్నంగారు కుక్కర్ మాడి పోతున్నటుంది నీళ్ళు పొయ్యలేదా? అంది ప్రక్క పోర్షన్ దుర్గ. వంటింటిలో ఉసూరుమంటూ కుక్కర్ దగ్గర కూర్చున్న రాజరత్నం తలెత్తి "కుక్కర్ సంగతి నీకెలా తెలుసు" అనుకుని లేదండి మరిచి పోయాను" అంది దిగాలుగా.

"టైము చూసి దింపేయాలండి. నేను కుక్కర్ పొయ్యిమీద కెక్కించేటపుడు టైము చూస్తాను. దాన్నిబట్టి దించేస్తాను "

"దుర్గకు కుక్కరుందీ," అని ఆశ్చర్య పోయింది రాజరత్నం

పొయ్యుంటుందని ఏమిపొయ్యో అంత దిగులులోనూ అడిగేసింది. ఉండబట్టలేక గేస్ పొయ్యేనా అని.

"అవునండి. ఈ మూడు పోర్షనుల వాళ్ళదీ గేసేనండి. విజయ కిరసనాయిలు స్టౌవ్ అపుడపుడూ వాడుతుంటుంది.

"పోనీలెండి. కుక్కర్ పాడయిందని బాధ పడకండి' అని వచ్చిన వాళ్ళు సానుభూతి మాటలు మాట్లాడి వెళ్ళిపోయారు.

గొప్పకోసం ఉన్నదాన్ని నాశనం చేసుకున్న అమాయకపు రాజరత్నం దిగాలుగా వంటింటిలోనే కూర్చుంది రెండు గంటల సేపు. ★

